అయిగిరి నందిని నందిత మేదిని


మహిషాసుర మర్దిని అలంకరణలో రాచూరి పెద్దమ్మ అమ్మవారు


హనుమంతునిపాడు: ముప్పళ్లపాడులో మహిషాసురమర్దిని అలంకరణలో త్రిపురసుందరి


టంగుటూరు: కూరగాయలు, పండ్లతో ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ తల్లి


మహిషాసురమర్దిని అలంకరణలో కామేపల్లి పోలేరమ్మతల్లి


పీసీపల్లి: మహిషాసురమర్దిని అలంకరణలో అమ్మవారు


పామూరు: రాజరాజేశ్వరిదేవిగా వాసవీమాత ఉత్సవమూర్తి


నాగిరెడ్డిపాలెంలో మహిషాసురమర్దిని దేవి అవతారంలో అమ్మవారు

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పదో అమ్మవారు మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. రాత్రికి అమ్మవారి ఊరేగింపు కనుల పండువగా సాగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


భైరవకోనలో లలితాదేవి అలంకరణలో త్రిముఖదుర్గాదేవి


నందనమారెళ్లలో మహిషాసురమర్దినిగా అమ్మవారు


నాగిరెడ్డిపాలెంలో మహాచండీ హోమం నిర్వహిస్తున్న భక్తులు


మర్రిపూడిలో రాజరాజేశ్వరి అలంకరణలో అమ్మవారు


వల్లూరులో మహిషాసురమర్దినిగా వల్లూరమ్మ తల్లి

తగ్గిన లో గ్రేడ్ పొగాకు ధర


టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న అధికారులు

టంగుటూరు: లో గ్రేడ్ పొగాకు ధరలు రోజు రోజుకూ తగ్గడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. టంగుటూరు వేలం కేంద్రంలో లో గ్రేడ్ ధరను ఒక్క రోజులోనే రూ.10 తగ్గించడంపై రైతులు మండిపడుతున్నారు. బుధవారం నిర్వహించిన వేలంలో ఆలకూరపాడు, పాలిటిపాడు, జయవరం, అనంతవరం గ్రామాల రైతులు 1150 బేళ్లను తీసుకురాగా 1047 బేళ్లను కొనుగోలు చేసి 103 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.331, కనిష్ట ధర రూ.90, సరాసరి ధర రూ.270.37 పలికింది. వేలంలో 42 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

పొన్నలూరు: మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే చర్యలు తప్పవని ఎస్సై అనూక్ హెచ్చరించారు. పొన్నలూరులో ఓవీ రోడ్డుపై బుధవారం వాహనాలు తనిఖీ చేపట్టి అనుమతి పత్రాలతో పాటు, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తున్న వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా బైక్‌లు నడుపుతున్న మైనర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. లైసెన్స్ లేకపోయినా, మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే చట్టపర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గృహ నిర్మాణాలకు రూ.6 లక్షలు కేటాయించాలి


మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కేజీ మస్తాన్

కొండపి: పేదలకు మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణానికి కనీసం రూ.6 లక్షల చొప్పున కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, సంఘం సీనియర్ నాయకుడు అంగలకుర్తి బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ కాలంలో జగనన్న కాలనీల పేరుతో పేదలకు కేటాయించిన కాలనీలను వ్యవసాయ కార్మిక సంఘ బృందం కొండపి పంచాయతీ కట్టవారిపాలెం,పెరిదేపి, పెద్దకళ్లగుంట తదితర గ్రామాల్లో బృందం పర్యటించింది. గత ప్రభుత్వంలో మండలంలో 184 మందికి స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేశారని తెలిపారు.

క్లుప్తంగా

పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి


మిట్టపాలెంలో పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ

హనుమంతునిపాడు: పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ ఎం.రంగ సుబ్బరాయుడు అన్నారు. మిట్టపాలెంలో జరిగిన పారిశుధ్య పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దోమల చర్యలు చేపట్టాలని, డ్రైనేజీలు శుభ్రం చేయాలనికోరారు.

మునగాకు సర్వరోగ నివారిణి


అవగాహన కల్పిస్తున్న సెక్టార్ సూపర్‌వైజర్ విక్టోరియా రాణి

కొండపి: మునగాకు సర్వరోగ నివారణి అని అంగన్‌వాడీ సెక్టార్ సూపర్‌వైజర్ విక్టోరియా రాణి అన్నారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు ఆహారంలో చిరుధాన్యాలను తీసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యవంతంగా జీవిస్తారని తెలిపారు. అనంతరం మునగాకుతో చపాతీని చేసే విధానాన్ని తల్లులకు వివరించి తయారు చేపించారు.

వైద్యుల సమ్మెతో రోగుల ఇక్కట్లు


సింగరాయకొండ వైద్యశాలకు వచ్చిన రోగులు

సింగరాయకొండ: న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వ వైద్యులు సమ్మెకు దిగడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే ప్రభుత్వం జూనియర్ డాక్టర్లను కేటాయించగా చాలా పీహెచ్‌సీల్లో వారు విధులకుహాజరు కాలేదు. జరుగుమల్లి, కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు జూనియర్ డాక్టర్లను కేటాయించినా వారు విధులు హాజరు కాలేదు. దీంతో ఆస్పత్రి స్టాఫ్ నర్సులకే రోగులకు సేవలందించారు.

వరలక్ష్మీ భౌతికకాయానికి దద్దాల నివాళి


నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ, బన్నీ, కస్తూరిరెడ్డి, పార్టీ నేతలు

కనిగిరిరూరల్: దివంగత మాజీ ఎమ్మెల్యే భూతలపల్లి రామసుబ్బారెడ్డి పెద్ద కోడలు, బి.మాలకొండారెడ్డి సతీమణి వరలక్ష్మీ అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక పాతూరులోని స్వగృహంలో భూతలపల్లి వరలక్ష్మీ భౌతికకాయానికి వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, పార్టీ నేతలు సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, మాజీ ఏఎంసీ చైర్మన్లు వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, చింతంగుంట్ల సాల్మన్, తమ్మినేని సుజాతరెడ్డి, దాసరి పద్మ, దాసరి మురళీ, ఆవుల భాస్కర్‌రెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, చింతంగుంట్ల కిషోర్, చింతం శ్రీను, సూరసాని మోహన్‌రెడ్డి, మున్నా, సూరసాని మోహన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ సయ్యద్ నాయబ్ రసూల్, అయిమల్ల నాగమణి, ఎస్కే షకీలా, ఆర్ సుస్మిత, తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంత భూములు పేదలకు పంచాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కమ్మవారిపాలెం ఎస్సీ, ఎస్టీ కాలనీల వాసులు

పామూరు: అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని మండలంలోని బొంపెద్దుపాడు ఎస్సీ, ఎస్టీ, బీసీలు బుధవారం తహసీల్దార్ ఆర్.వాసుదేవ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 956లో 60.50 ఎకరాలు, సర్వేనంబర్ 973లో 10.20 ఎకరాలు, సర్వేనంబర్ 977లో 10.50 ఎకరాలు, సర్వేనంబర్ 828లో 20.90 ఎకరాలు మొత్తం సుమారు 102.10 ఎకరాల భూమి ఉందన్నారు. ఈ భూమి 1987 వరకు ప్రభుత్వం అధీనంలో ఉందన్నారు. అయితే కొంత మంది రికార్డులు సృష్టించి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అన్యాక్రాంత భూములను స్వాధీనం చేసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అదే విధంగా 974 సర్వేనంబర్‌లో 172.80 ఎకరాల భూమిని నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పంపిణీ చేయాలని కోరారు.

వృద్ధులను గౌరవిద్దాం


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గఫార్

కనిగిరిరూరల్: వృద్ధులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని వాసవీ వృద్ధుల ఆశ్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి.రూపశ్రీ నేతృత్వంలో మండల న్యాయసేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వృద్ధుల ఆరోగ్యాన్ని కాపాడి, జీవిత చరమాంకంలో వారిని ప్రశాంతంగా ఉండేటట్లు చూడడమే ప్రపంచ వృద్ధుల దినోత్సవ ప్రధాన లక్ష్యమని అన్నారు. వయో వృద్ధుల విజ్ఞానం, వారి అనుభవం నేటి తరానికి మార్గదర్శకమన్నారు. వారు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా కుటుంబసభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఏదైనా సమస్య ఉంటే న్యాయసేవాధికార సంస్థ వారికి తోడుగా ఉంటుందన్నారు. అనంతరం వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు రంగనాయకులు, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్‌బాబు, జీఎస్అండ్ జీడీకే ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యామ్యూల్ గెర్షోమ్, కో ఆర్డినేటర్ నవకుమార్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల్లో పోలీసుల తనిఖీలు


హెచ్‌ఎంపాడులో తనిఖీలు చేస్తున్న ఎస్సై


కనిగిరి దుకాణాల్లో పోలీసుల తనిఖీలు

హనుమంతునిపాడు: మండల కేంద్రంలోని కిరాణా దుకాణాల్లో ఎస్సై ఎం మాధవరావు ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా దుకాణాల్లో మద్యం విక్రయించినా, లైసెన్సు లేకుండా బాణసంచా నిల్వ చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రాత్రి 9 గంటల కల్లా దుకాణాలు మూసివేయాలన్నారు.

కనిగిరిరూరల్: పట్టణంలోని పలు ఫ్యాన్సీ దుకాణాల్లో సీఐ షేక్ ఖాజావలి, ఎస్సై టి.శ్రీరాం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎవరైనా లైసెన్సు లేకుండా మందుగుండు సామాగ్రి విక్రయించినా నిల్వ చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు


డాక్టర్ ఆదిమూలపు సురేష్


దద్దాల నారాయణ యాదవ్

సింగరాయకొండ: ప్రజలకు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు డాక్టర్ ఆదిమూలపు సురేష్, పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, పాడి పంటలతో జీవించాలని వారు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

నలుగురిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని కోవిలంపాడు గ్రామ సర్వేనంబర్ 215–1లో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న నలుగురిపై బుధవారం క్రిమినల్ చర్యల నిమిత్తం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తహసీల్దార్ షేక్.హుసేన్ తెలిపారు. గతంలో ఇదే భూమిలోకి ప్రవేశించి నిర్మాణాలు చేపడుతుంటే సిబ్బందితో నిలువరించామన్నారు. తిరిగి ఆ భూమిలో అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నందున కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

రేపటి నుంచి మూడో విడత రీ సర్వే

కొండపి: మండలంలోని ఇలవర గ్రామంలో శుక్రవారం నుంచి మూడో విడత రీ సర్వే నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శీలం శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు గ్రామసభనిర్వహిస్తామని, రైతులంతా పాల్గొనాలని కోరారు. రీ సర్వేలో ప్రతి ఒక్క రైతు తమ పొలాలకు సంబంధించిన డాక్యుమెంట్లను తమ వద్ద భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. రీ సర్వేలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.

8 మంది జూదరుల అరెస్టు

పొన్నలూరు: మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది జూదరులను స్థానిక పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్సై అనూక్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న జూదరులను అదుపులోకి తీసుకొని వారి దగ్గర నుంచి రూ. 5400 నగదు స్వాధీనం చేసుకున్నారు.

నలుగురు జూదరుల అరెస్టు

కనిగిరిరూరల్: పట్టణంలోని కటారిపాలెం కొండ వద్ద పేకాట ఆడుతున్న నలుగురు జూదరులను ఎస్సై టి.శ్రీరాం, సిబ్బంది అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.12,840 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

50 మందికి వైద్య పరీక్షలు


వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

టంగుటూరు: స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద సింహపురి ఎక్స్‌ప్రెస్‌వే లిమిటెడ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 50 మందికి వైద్య పరీక్షలు చేశారు. 30 మంది ఉద్యోగులు రక్తదానం చేశఆరు. కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనిల్ కుమార్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నెలాఖరు వరకు 30 యాక్టు అమలు

కందుకూరు: శాంతి, భద్రతల పరిరక్షణలో భాగంగా ఈనెల 31వ తేదీ వరకు డివిజన్‌లో 30 పోలీస్ యాక్టు అమల్లో ఉంటుందని డీఎస్పీ సీహెచ్ వీ బాలసుబ్రహ్మణ్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా ఎటువంటి ర్యాలీలు, ప్రదర్శనలు, ధర్నాలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

ఉలవపాడు (కందుకూరు): మండల పరిధిలోని బద్దిపూడి గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను ఉలవపాడు ఎస్సై అంకమ్మ బుధవారం అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి రూ.7130 నగదు స్వాధీనం చేసుకున్నారు. మండల పరిధిలో ఎక్కడైనా పేకాట శిబిరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.